నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

సైదాబాద్, నబంబర్ 26: ఆస్మాన్‌ఘడ్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ మరమ్మతు పనుల కారణంగా బుధ వారం వివిధ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆస్మాన్‌ఘడ్ డివిజన్ డీఈ విష్ణువర్ధన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 11కేవీ ఎంఆర్‌వో ఆఫీస్, 11కేవీ మౌలాకా చిల్లా, 11కేవీ ముత్రాజా నగర్, 11కేవీ ఏసీపీ,11కేవీ ఏకలవ్యన గర్ ఫీడర్ల పరిధిలో ఉదయం 10. 30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు,11కేవీ సదత్‌నగర్,11కేవీ భవానీనగర్,11కేవీ ధోబీఘాట్, 11కేవీ అక్బర్‌బాగ్ ఫీడర్ల పరిధిలో మధ్యాహ్నం 2. 30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఆయా ఫీడర్ల పరిధిలోని పలు ప్రాంతాల్లో విద్యుత్‌ను నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు.

ఆర్కేపురం, నవంబర్ 26 : స్వాతిరెసిడెన్సీ, వీరభద్రన గర్ 11కేవీ ఫీడర్ పరిధిలో మరమ్మతుల కారణంగా బుధ వారం ఈ దిగువ తెలిపిన ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు సరూర్‌నగర్ విద్యుత్‌శాఖ డీఈ కేకే రామకృష్ణ తెలిపారు. స్వాతి రెసిడెన్సీ పరిధిలో ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 వరకు అంజలి రెసిడెన్సీ, ఆంజనాద్రినగర్, బాలాజీనగర్, సీఎస్ఆర్ కాలనీ, డాక్టర్స్ కాలనీ, హత్తిగూడ, లక్ష్మీభవానీ కాలనీ, లెక్చ రర్స్ కాలనీ, పరదేశీ విల్లాస్, పవణగిరి కాలనీ, ప్రగతినగర్, ఆర్టీసీ కాలనీ, శివం హిల్స్ కాలనీ, సిరి హిల్స్, శ్రీ దుర్గాన గర్, వీరన్నగుట్ట, విజయనగర్ కాలనీ, యల్లారెడ్డి కాలనీ పరి సర ప్రాంతాలు, వీరభద్రనగర్ పరిధిలో మధ్యాహ్నం 2గం టల నుంచి సాయంత్రం 5 వరకు బ్లండ్ బ్యాంక్ కాలనీ, సీఎ స్ఆర్ కాలనీ, గ్రీన్‌హుడ్ కాలనీ, కోలన్‌శివారెడ్డి, న్యూ వీర భద్ర నగర్, పద్మాలయ, ప్రగతినగర్, పుకట్‌నగర్, శుభో దయ కాలనీ, శ్రీ సూర్యనగర్, సుబ్రమణ్య కాలనీ, సూర్యన గర్ కాలనీ, వీరభద్రనగర్ ప్రాంతాల్లో విద్యుత్‌ను నిలిపివేస్తు న్నట్లు తెలిపారు.

కమ్యూనిటీ హాల్ పనులకు శంకుస్థాపన

సైదాబాద్, నబంబర్ 26: సైదాబాద్ డివిజన్ పరిధిలోని ఎల్‌సీహెచ్-డీ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు మంగళవారం సైదాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణా రవీందర్ రెడ్డి శంకు స్థాపన చేశారు. ఆమె మాట్లాడుతూ సామాజిక భవన నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. కార్యక్ర మంలో జీహెచ్ఎంసీ ఏఈ వెంకన్న, వర్క్‌ఇన్‌స్పెక్టర్ రాజ్‌కు మార్, శశాంక్ యాదవ్, అశ్విన్, అనిల్ పాల్గొన్నారు.

హయత్‌నగర్‌లో నకిలీ డాక్టర్ గుట్టురట్టు

హయత్‌నగర్, నవంబర్ 26 : హయత్‌నగర్‌లో నకిలీ డాక్టర్ గుట్టురట్టు చేసిన ఘటన హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. ఎస్ఓటీ పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..హ యత్‌నగర్‌లోని మన్సురాబాద్ డివిజన్, బొమ్మలగుడి చౌరస్తా సమీపంలో రాజేశ్ శ్వేత హోమియోపతి పేరుతో ఆసుపత్రిని నిర్వహిస్తున్నాడు. పక్కా సమాచారంతో ఎల్బీ నగర్ ఎస్ఓటీ పోలీసులు దాడులు నిర్వహించారు. నకిలీ డాక్టర్‌గా కొనసాగుతున్న రాజేశ్‌ను అదుపులోకి తీసుకుని హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

దర్గా కమ్యూనిటీ హాల్ పనులు పూర్తి చేయించండి

బడంగ్‌పేట, నవంబర్ 26: మహేశ్వరంలోని హజ రత్ సయ్యదిన కమల్ షావలి దర్గా ముస్లిం కమ్యూనిటీ హాల్ పనులు పూర్తి చేయించాలని మాజీ మంత్రి , ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి మహ్మద్ అబ్దుల్ సమీర్, షేక్ అహ్మద్, షేక్ అజీ బాబా, జలాలొద్దీన్, అభీరు ద్దీన్, అబ్దుల్ నవాజ్ తదితరులు మంగళవారం వినతి పత్రం అందజేశారు. గతంలో నిధులు మంజూరైన తర్వాత రద్దు చేశారన్నారు. కమ్యూనిటీ హాల్, దర్గా పనులు పూర్తయితే ముస్లింలు ఎప్పుడు రుణపడి ఉంటారని వారు ఎమ్మెల్యేకు వివరించారు. అందుకు ఎమ్మెల్యే స్పందిస్తూ తప్పకుండా కమ్యూనిటీ హాల్ పనులు పూర్తి చేయిస్తానని భరోసా ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు. గతంలో ముస్లింల అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్ద పీట వేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభు త్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ. 175 కోట్ల నిధులు రద్దు చేసిందన్నారు. దీంతో పనులు మధ్యంత రంగా నిలిపివేశారన్నారు. మైనార్టీ కాలనీలలో గత ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించిందని తెలి పారు. రద్దు చేసిన నిధులు విడుదల చేయాలని కోరారు. ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం నిధులు ఇవ్వాలన్నారు.

మాజీ మంత్రి, ఎమ్మల్యే సబితా ఇంద్రారెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న ముస్లిం సంఘాల నాయకులు

దీపాలను వెలిగిస్తున్న జయచంద్రారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ దేవిరెడ్డి కమల సుధీర్‌రెడ్డి

మన్సూరాబాద్, నవంబర్ 26: పురుషులతో సమా నంగా మహిళలు ప్రతి రంగంలోను రాణిస్తూ దేశాభి వృద్ధిలో భాగస్వాములవుతున్నారని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి సతీమణి జయచంద్రారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ దేవిరెడ్డి కమల సుధీర్‌రెడ్డి తెలిపారు. జయ చంద్రారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ కమల సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఎల్బీనగర్, ఆటో నగర్‌లోని డీర్ పార్కులో కార్తీక వనభోజనాలను నిర్వ హించారు. మహిళలు పెద్ద ఎత్తున హాజరై ఉసిరి చెట్టు వద్ద దీపాలను వెలిగించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవిరెడ్డి కమల సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ కార్తీక వనభోజనాల వంటి ఆధ్యాత్మికమైన కార్యక్ర మాల ద్వారా స్నేహ సంబంధాలు పెంపొందుతాయ న్నారు. కార్తీక వనభోజనాల్లో పాల్గొన్న మహిళలు ఆట, పాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రమావత్ పద్మానాయక్, కర్మన్‌ఘాట్ ప్రస న్నాంజనేయ స్వామి దేవాలయ కమిటీ మాజీ చైర్‌ప ర్సన్ పోచబోయిన ఈశ్వరమ్మ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కార్తీక వనభోజనాలు

సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు

మన్సూరాబాద్, నవంబర్ 26: కార్తీకమాసం ఏకాదశి సందర్భంగా మన్సూరాబాద్ డివిజన్ పరిధి సీఆర్ ఎన్‌క్లేవ్‌లోని శ్రీ పోచమ్మ దేవాలయం ప్రాంగణంలో ఆలయ కమిటీ చైర్మన్, మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి పర్యవేక్షణలో మంగళవారం సామూ హిక సత్యనారాయణ స్వామి వ్రతాన్ని నిర్వహించారు. ఆలయ అర్చకులు శ్రీధర చార్యుల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ వైస్ చైర్మన్లు పోచబోయిన గణేశ్‌యాదవ్, నాంపల్లి శంకరయ్య, ఆలయ కమిటీ సభ్యులు కొప్పుల ఉపేందర్‌రెడ్డి, నాంపల్లి కృష్ణ, అమర్‌నాథ్‌గౌడ్ తది తరులు పాల్గొన్నారు.

సత్యనారాయణ స్వామి వ్రతంలో పాల్గొన్న మహిళలు

దుర్గాదేవి దేవాలయంలో..

ఏకాదశి పర్వదినాన్ని పురస్కరిం చుకుని శ్రీసాయినగర్‌కాలనీలోని శ్రీదు ర్గాదేవి దేవాలయంలో ఆంజనే యస్వామికి పంచామృత ఫలరస అభి షేకాలు, 1008 వడమాల, 1008 తమలపాకులతో అర్చనలు నిర్వహిం చారు. ఆలయ కమిటీ చైర్మన్ పోచబో యిన గణేశ్‌యాదవ్ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు బాల మురళీ శర్మ, సభ్యులు యాదగిరి, హన్మంతరావు, రమేశ్, రవి, మురళీ, కేశవులు, రాందాస్ పాల్గొన్నారు.

హనుమాన్ ఆలయంలో...

చంపాపేట: కార్తీక మాసంలో భాగంగా కర్మ న్‌ఘాట్ ధ్యానాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో భక్తులు సామూహిక వ్రతాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వాహణాధి కారి లావణ్య తెలిపారు. మంగళవారం ఆల యంలో నిర్వహించే స్వామివారి పూజా కార్యా క్రమాల్లో అధిక సంఖ్యలో పాల్గొని భక్తి శ్రద్ధ లతో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఎంతో భక్తి శ్రద్ధలతో సామూహిక వ్రతాలు నిర్వహించారు.

దీక్షా దివస్‌ను విజయవంతం చేయాలి

కందుకూరు, నవంబర్ 26 : దీక్షా దివ స్‌ను విజయవంతం చేయాలని మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి కోరారు. శంషాబాద్‌లో రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సన్నా హాక సమావేశంలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు చిలకమర్రి నర్సింహ, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సురుసాని సురేందర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మన్నే జయేందర్ ముదిరాజ్, వర్కింగ్ ప్రెసి డెంట్ ఎలుక మేఘనాథ్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు ఆనేగౌని దామోదర్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్, మాజీ డైరెక్టర్ దేవీ లాల్ నాయక్, కొండల్‌రెడ్డి హాజరయ్యారు. సమావేశం అనంతరం ఆమె వారితో మాట్లా డుతూ దీక్షా దివస్‌కు పెద్ద ఎత్తున నాయ కులు, కార్యకర్తలు హాజరుకావాలని కోరారు. మాజీ సీఎం కేసీఆర్ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా రాష్ట్రాన్ని తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసి డెంట్ కేటీఆర్ పిలుపు మేరకు 29 న నిర్వ హించే దీక్షా దివస్‌ను విజయవంతం చేయా లని కోరారు. పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదలకు మెరుగైన వైద్య సేవలందిస్తున్నాం

వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న మహేంద్ర కుమార్‌రెడ్డి

కందుకూరు, నవంబర్ 26 : పేదలకు లయన్స్‌క్లబ్ మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు జిల్లా వైస్ గవర్నర్ డాక్టర్ మహేంద్రకుమార్ రెడ్డి తెలిపారు. లయన్స్ క్లబ్ ఆఫ్ కందుకూరు ఆధ్వర్యంలో ఉచిత మధుమేహ వ్యాధి నిర్ధా రణ చికిత్స శిబిరం మంగళవారం నిర్వహిం చారు. చికిత్స వచ్చిన వారికి ఉచితంగా మం దులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మా ట్లాడుతూ,మారుతున్న జీవనశైలిలో వ స్తున్న వ్యాధుల్లో మధుమేహ వ్యాధి అని పేర్కొ న్నారు. వ్యాధి గ్రస్తులు భయపడాల్సిన అవ సరం లేదని తెలిపారు. తగిన జాగ్రత్తలను పాటించాలని సూచించారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు.

విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ

విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ చేస్తున్న ప్రధానోపాధ్యాయురాలు

సైదాబాద్ శంకేశ్వరబజార్‌లోని ప్రాథ మిక, ఉన్నత ప్రభుత్వ పాఠశాలల్లో మంగళ వారం సగోరా చారిటబుల్ సొసైటీ ప్రతినిధులు విద్యార్థులకు నోట్ బుక్స్, యూని ఫామ్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షుడు సత్యనారాయణ మాట్లా డుతూ విద్యార్థులంతా చక్కగా చదువుకొని ఉన్నతస్థాయికి చేరాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు సొసైటీ యొక్క సహకారం ఎల్ల వేళలా ఉంటుందని, అనేక ఏళ్లుగా పాఠశా లకు అన్ని రకాలుగా చేయూతనిస్తున్నామని సొసైటీ మాజీ ప్రధాన కార్యదర్శి సూర్యప్ర కాశ్, పాపయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు సుకన్య, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు రేణుక, ఉపాధ్యాయుడు సాంబశి వరావు తదితరులు పాల్గొన్నారు.

-సైదాబాద్, నవంబర్ 26 :

దివ్యాంగులను బీజేపీకి తాకట్టుపెట్టిన మందకృష్ణ

మలక్‌పేట, నవంబర్ 26: దివ్యాంగులను బీజేపీకి తాకట్టుపెట్టిన మందకృష్ణ మాదిగ చర్చకు రావాలని రాష్ట్ర దివ్యాంగుల సహ కార సంస్థ చైర్మన్ ముత్తినేని వీరయ్య సవాల్ విసిరారు. మంగళవారం మలక్‌పేట నల్గొండ చౌరస్తాలోని వికలాంగుల సంక్షేమ భవన్ ఆవరణలో నిర్వహించిన దివ్యాంగుల సం ఘాల ఆత్మీయ సమ్మేళనం(అలయ్-బ లయ్) కార్యక్రమంలో ఆయన ముఖ్య అతి థిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగుల సమాజా నికి ఏనాడు మేలు చేయని బీజేపీ చెంత చేరి మద్దతు పలికి తన స్వార్థ ఆర్థిక ప్రయో జనాలకోసం వికలాంగ జాతిని తాకట్టుపెట్టిన మందకృష్ణ మాదిగ వికలాంగ సమాజానికి బేషరతుగా క్షమాపణలు చెప్పాలన్నారు. 10 ఏండ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ వికలాంగులకు ఎంతో అన్యాయం చేసిందని, వికలాంగుల యాక్ట్‌కు కమిషన

మాట్లాడుతున్న దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ వీరయ్య

ర్‌ని, జాతీయ ట్రస్టుకు చైర్మన్‌ను నియమిం చలేదని, కేంద్ర సర్వీస్ ఉద్యోగాలకు వికలాం గులు పనికిరారని చట్టం చేశారని అన్నారు. ఎన్‌పీడీవో రాష్ట్ర అధ్యక్షుడు నల్గొండ శ్రీనివా సులు, ఎన్‌పీఆర్‌డీ జాతీయ అధ్యక్షుడు తుడుం రాజేందర్, రాష్ట్ర అధ్యక్షుడు అడి వయ్య, మల్లికార్జున్, వెంకట్, స్పైనల్ కార్డు సంఘం అధ్యక్షుడు ఎండీ షఫీ, టీవీహెచ్ఎస్ అధ్యక్షుడు గుత్తికొండ కిరణ్, డీఎస్‌డీ అధ్య క్షుడు ప్రసాద్, మహిళా సాధికారత సంస్థ రాజ్యలక్ష్మి దివ్యాంగులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ రూల్స్‌పై వాహనదారులకు అవగాహన

సైదాబాద్, నబంబర్ 26 : సంతోష్‌నగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో మంగళ వారం ఐఎస్ సదన్ చౌరస్తాలో వాహనదారు లకు ట్రాఫిక్ నిబంధనలపై ఎన్ఎస్ఎస్ విద్యా ర్థులు అవగాహన కల్పించారు. సంతోష్‌నగర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ హనుమంత్ నాయక్ మాట్లాడుతూ మాతృశ్రీ ఇంజినీరింగ్ కాలే జ్‌కు చెందిన 63 మంది ఎన్ఎస్ఎస్ విద్యా ర్థులు ట్రాఫిక్ రూల్స్‌పై ట్రైనింగ్ పొందారని తెలిపారు. విద్యార్థులు ప్రతి రోజు నలుగురు చొప్పున సంతోష్‌నగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ సిగ్నళ్ల వద్ద ట్రాఫిక్ రూల్స్ రాసిన ప్లకార్డులు పట్టుకొని వాహనదారులకు అవగాహన కల్పిస్తారని తెలిపారు.

నేడు ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్‌లో వాహనాల వేలం

హయత్‌నగర్, నవంబర్ 26 : ప్రొహిబి షన్, ఎక్సైజ్ హయత్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో బుధవారం 10 వాహనాలను వేలం వేయ నున్నట్లు స్టేషన్ ఎస్‌హెచ్ఓ ధన్వంత్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ నెల 27న ఉదయం 11 గంటలకు హయ త్‌నగర్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌లో వివిధ కేసుల్లో సీజ్ చేసిన బజాజ్ పల్సర్, టాటా గూడ్స్ క్యారేజ్, బజాజ్ పల్సర్, హోండా ఆక్టివా, హీరో సీబీజెడ్ మోటార్ సైకిల్, మహింద్రా బొలేరో, హీరో గ్లామర్ మోటార్ సైకిల్, హీరో స్ప్లెండర్ మోటార్ సైకిల్, బజాజ్ అవేంజర్ మోటార్ సైకిళ్లకు వేలంపాట నిర్వ హిస్తున్నామని తెలిపారు. పూర్తి వివరాల కోసం ధన్వంత్‌రెడ్డి, ఎస్‌హెచ్ఓ 871265 8743, ఎస్ఐ సరళ, 9666579997 సంప్ర దించాలని కోరారు.

ఆన్‌లైన్‌లో ప్రకటన ..మోసపోయిన యువకుడు

మన్సూరాబాద్, నవంబర్ 26: ఆన్‌లై న్‌లో ప్రకటన చూసి తక్కువ ధరకు ఐ ఫోన్ లభిస్తుందన్న ఆశకు వెళ్లి ఓ యువకుడు డబ్బులు కాజేసుకున్నాడు. పోలీసుల కథనం ప్రకారం.. ఎల్బీనగర్, మన్సూరాబాద్, శ్రీని వాసకాలనీకి చెందిన రేశ్వంత్‌గౌడ్ ఈ నెల 14న ఓఎల్ఎక్స్ యాప్‌లో వచ్చిన ప్రకట నను చూశాడు. ఐ ఫోన్ 16ను ఆన్‌లైన్‌లో అమ్మకానికి పెట్టిన విషయాన్ని గమనిం చాడు. విక్రయదారుడికి ఆన్‌లైన్‌లో మెసేజ్ పెట్టగా అతడు 9701614642 నుంచి రేశ్వంత్‌గౌడ్‌కు ఫోన్ చేసి రూ. 80 వేలకు బేరం కుదుర్చుకున్నాడు. 14న మధ్యాహ్నం 12 గంటలకు మెట్రో స్టేషన్ వద్దకు రావా లని.. తన స్నేహితుడు కుస్మంత్ జయంత్ ఐ ఫోన్ తీసుకుని వస్తాడని చెప్పాడు. ఫోన్ తక్కువ ధరలో వస్తుందన్న సంతోషంలో ఉన్న రేశ్వంత్‌గౌడ్ మెట్రో స్టేషన్ వద్దకు వెళ్లి కుస్మంత్ జయంత్‌ను కలిశాడు. దీంతో ఆన్ లైన్‌లో పరిచయం అయిన గుర్తు తెలియని వ్యక్తి సెల్‌ఫోన్‌కు ఫోన్ చేశాడు. సదరు వ్యక్తి పంపిన యూపీఐ క్యూఆర్ కోడ్‌కు మూడు దఫాలుగా రూ. 80 వేలు చెల్లించాడు. కాగా జయంత్ వద్దకు వచ్చిన రేశ్వంత్‌గౌడ్ డబ్బులు పంపాను సెల్‌ఫోన్ ఇవ్వాలని కోరాడు. తనకు ఎలాంటి డబ్బులు అందలే దని జయంత్ సమాధానం చెప్పాడు. తనకు తెలిపిన నీ మిత్రుడికి డబ్బులు పంపానని రేశ్వంత్‌గౌడ్ చెప్పగా.. సెల్‌ఫోన్ అమ్మకం విషయంలో తన మిత్రులకు ఏమి తెలియ దని జయంత్ తెలిపాడు. మోసం జరిగిందని గ్రహించిన రేశ్వంత్‌గౌడ్ ఎల్బీనగర్ పోలీస్‌స్టే షన్‌లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

అసత్య ప్రచారాన్ని అడ్డుకుంటాం

మాట్లాడుతున్న ధనుంజయ

మన్సూరాబాద్, నవంబర్ 26: షిరిడీ సాయిబాబాపై జరుగుతున్న అసత్య ప్రచా రాన్ని, సాయిబాబా మందిరాలపై దుష్టశ క్తుల విష ప్రచారాన్ని సమర్థవంతంగా ఎదు ర్కొని దీటైన సమాధానాలు చెబుతామని షిర్డీ సాయి భక్త ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మంచికంటి ధనుంజయ తెలి పారు. ఎల్బీనగర్, నాగోల్, బండ్లగూడ లోని దేవకీ కన్వెన్షన్ హాల్లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సాయి మందిరా లను చూసి అసూయతో ఓర్వలేక కొన్ని దుష్ట శక్తులు ప్రణాళికాబద్ధంగా సామాజిక మాధ్యమాల ద్వారా చేస్తున్న కుటిల ప్రయ త్నాలకు అడ్డుకట్ట వేస్తామన్నారు. విష ప్రచారకుల నోర్లు మూయించేందుకు తెలం గాణలోని సుమారు 400 వందల షిర్డీ సాయిబాబా దేవాలయాల నిర్వాహకులతో 'షిర్డీ సాయి భక్త ఐక్యవేదిక' ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. బుధవారం ఉదయం 9 గంటలకు షిర్డీ సాయి భక్త ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఎల్బీనగర్, నాగోల్, బండ్లగూడలోని దేవకీ కన్వెన్షన్ హాల్లో సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత

ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగాన్ని రచించిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జీవితం భావి తరాలకు స్ఫూర్తిదాయకమని పలువురు నాయకులు అన్నారు. మంగళవారం రాజ్యాంగ దినోత్స వాన్ని పురస్కరించుకొని ఆయా చోట్ల అంబేద్కర్ చిత్రప టానికి పూలమాలలు వేశారు. అనంతరం భారత రాజ్యాంగ ప్రాముఖ్యతను వివరించారు.

-మలక్‌పేట/సైదాబాద్/హయత్‌నగర్

కృష్ణతులసీనగర్ కమ్యూనిటీ హాల్లో అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ భాగ్యలక్ష్మి

రాజ్యాంగ ప్రాముఖ్యతను వివరిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్ అరుణ

అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్ ప్రసాద్

నినాదాలు చేస్తున్న జాతీయ భవన నిర్మాణ సంఘాల జేఏసీ అధ్యక్షుడు బ్యాగరి అనంతయ్య

వ్యక్తి అదృశ్యం

తారాసింగ్(ఫైల్)

హయత్‌నగర్, నవంబర్ 26 : ఇంటి నుంచి వెళ్లిన వ్యక్తి అదృశ్యమ య్యాడు. పోలీసు లు తెలిపిన వివ రాల ప్రకారం.. హయత్‌నగర్‌లోని బొమ్మలగుడి, గ్రీన్‌సిటీ కాలనీలో రత్లావత్ తారాసింగ్ మంగళవారం ఉదయం తల్లి మంగ్లీతో గొడవపడి మనస్తాపానికి గురై తారాసింగ్ భార్యను పుట్టింటికి పంపించాడు. అనంతరం ఆమెకు ఫోన్ చేసి పాయిజన్ తాగి చనిపోతున్నా అని మెస్సేజ్ పంపి స్విచ్ఛాఫ్ పెట్టాడు. తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

తాళాలు పగుల గొట్టి ఇంట్లో చోరీ

బడంగ్‌పేట, నవంబర్26: ఓ ఇంట్లో ఎవరూ లేని సమయంలో దొంగలు పడి బంగారు ఆభరణాలు, నగదు దోచుకెళ్లిన ఘటన మీర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రశాంత్ హిల్స్ కు చెందిన దాసోజు మోహన్ కుటుంబ సభ్యులతో కలిసి మూలాలి మల్కాజిగిరిలో ఉన్న బంధువుల శుభకార్యానికి వెళ్లి వచ్చి చూసే సరికి ఇంటి తాళాలు పగుల గొట్టి ఉన్నాయి. ఇంటి కిటికీలు స్క్రూలు తొలగించి ఇంట్లోకి చొర బడి బెడ్ రూమ్‌లో ఉన్న వస్తువులు అన్ని చిందర వందర చేసినట్లు పోలీసులు తెలిపారు. ఇంట్లో ఉన్న రూ.5లక్షలు, నాలుగు తులాల బంగారం, వెండి వస్తువులు పోయినట్లు బాధితుడు ఫిర్యాదులో పేర్కొన్నారు. దాసోజు మోహన్ మీర్‌పేట పోలీసులకు ఫిర్యాదు మేరకు మీర్‌పేట సీఐ నాగరాజు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేసినట్లు తెలిపారు. డాగ్ స్కాడ్, క్లూస్ టీమ్‌తో తనిఖీలు చేశారు.

లాభసాటి పంటలు సాగు చేయాలి

మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయ అధికారి నర్సింహారావు

కందుకూరు, నవంబర్ 26 : రైతులు లాభసాటి పంటలను సాగు చేసుకోవాలని రంగారెడ్డి జిల్లా వ్యవసాయ అధికారి నర్సిం హారావు తెలిపారు. మంగళవారం కందు కూరు రైతు వేదికలో నిర్వహించిన రైతు నేస్తం కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ వ్యవసాయ అధికారుల సూచ నలు సలహాలు తీసుకొని పంటలను మార్చిడి చేసి అధిక దిగుబడి సాధించి ఆర్థి కంగా ఎదగాలని రైతులను కోరారు. వరి పంటలకు బదులుగా ఆయిల్ ఫాం ను సాగు చేసు కోవాలని సూచించారు. వ్యవసాయ అధికారి క్రిష్ణ మోహన్, ఉద్యానవన అధికారి సౌమ్య, ఏఈఓలు రాజు, జగదీశ్వర్ చారి, రాఘవేందర్ చారి, శ్రీహరి, నర్మద, సమీ మొద్దీన్, సురేందర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, పాపి రెడ్డి, ఎగ్గిడి పెద్ద ఐలయ్య, రవీందర్ తది తరులు పాల్గొన్నారు.

అక్రమంగా వినియోగిస్తున్న సిలిండర్లు స్వాధీనం

మలక్‌పేట, నవంబర్ 26: మలక్‌పేట ప్రాంతంలోని పలు హోటళ్లపై దాడులు నిర్వ హించిన సివిల్ సప్లయ్ అధికారులు అక్ర మంగా వినియోగిస్తున్న 35 డొమెస్టిక్ సిలిం డర్లను స్వాధీనం చేసుకొని నిర్వాహకులపై కేసులు నమోదు చేశారు. మలక్‌పేట సర్కిల్-1 ఏఎస్ఓ నర్సింగ్‌రాజ్ ఆధ్వర్యంలో మలక్ పేట ప్రాంతంలోని వివిధ హోటళ్లపై దా డులు నిర్వహించిన పౌర సరఫరాలశాఖ అధి కారులు, నిబంధనలకు విరుద్ధంగా హోట ళ్లలో కమర్షియల్ గ్యాస్ సిలిండర్లకు బదు లుగా గృహావసర సిలిండర్లను వినియోగిస్తు న్నట్లు గుర్తించారు. అక్రమంగా వినియోగి స్తున్న 35 గృహావసర గ్యాస్ సిలిండర్లను స్వాధీనం చేసుకొని నిర్వాహకులపై సివిల్ సప్లయ్ యాక్ట్ కింద కేసులు నమోదు చేసి నట్లు మలక్‌పేట సర్కిల్-1 ఏఎస్ఓ నర్సింగ్ రాజ్ తెలిపారు. హోటళ్లు, టిఫిన్ సెంటర్లలో గానీ, తోపుడు బండ్లపై తిను బండారాలు తయారుచేసి అమ్మే చిరు వ్యాపారులు తప్ప కుండా కమర్షియల్ సిలిండర్లను మాత్రమే వినియోగించాలని, అక్రమంగా గృహావసర సిలిండర్లను వినియోగిస్తే కఠిన చర్యలు తీసు కుంటామని ఆయన హెచ్చరించారు.

మాలల సింహగర్జన విజయవంతం చేయ